జాతీయ వార్తను ఈ-పేపర్‌లోనూ, డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు.జాతీయవార్త.కామ్‌లో కూడా వీక్షించవచ్చు.

epaper:jatheeyavaartha.com
www.jatheeyavaartha.com

# జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక


చదవండి.. చదివించండి..

జాతీయ వార్త తెలుగు దినపత్రిక

మా పత్రిక అభివృద్ధికి పాఠకులు, శ్రేయోభిలాషులు, మిత్రులు, అధికారులు సహకరించాలని మనవి. మీమీ మండలాల్లో ఏమైనా సమస్యలు ఉన్నాయా.. ఎవరైనా ఇబ్బందులు పెడుతున్నారా.. అయితే వాటిని మా దృష్టికి తీసుకురండి.. వాటిని జాతీయ వార్త తెలుగు దిన పత్రికలో ప్రచురిస్తాం. మీ సమస్యలను రాజకీయ నాయకులు, అధికారుల దృష్టికి తీసుకువెళతాం - ఎడిటర్, ఫోన్: 9963063761

epaper:jatheeyavaartha.com
www.jatheeyavaartha.com

ఆదివారం | 11-1-2026 | శ్రీకాకుళం | సంపుటి: 3 సంచిక: 564 పేజీలు: 4 వెల : రూ.7



# దటీజ్.. అచ్చెన్న

* కోటబొమ్మాళికి డిగ్రీ కళాశాల పునః మంజూరుకు ప్రభుత్వం అనుమతి
* రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు కృషి ఫలితం
* కోటబొమ్మాళి వాకిట మరో విద్యా వైభవం
* టెక్కలి నియోజక వర్గంలో హర్షాతిరేకాలు
* ఆనందోత్సవాల్లో కూటమి నేతలు
* కేక్ కత్తిరించి సంబరాలు చేసుకున్న కూటమి నాయకులు
* కొత్త ఏడాదిలో విద్యార్థులకు అనూహ్య కానుక

**శ్రీకాకుళం, జనవరి 10 (వార్త):** ఆ రోజు విపక్ష నేతలు ఇక్కడ డిగ్రీ కాలేజీనే వద్దన్నారు. ఆల్రెడీ.. అప్పటికే.. మంజూరయిన డిగ్రీ కాలేజీ అనుమతులు రద్దు చేయించారు. దీంతో కోటబొమ్మాళిలో అసలు డిగ్రీ కాలేజీయే ఏర్పాటు కాదని విద్యార్థులు ఉసూరుమన్నారు. కానీ అధికారంలోకి రాగానే అచ్చెన్న స్పందించారు. కోటబొమ్మాళి విద్యార్థుల కలలు నెరవేర్చారు. ఆ రోజు జగన్ ప్రభుత్వం అత్యంత దుర్మార్గంగా రద్దు చేసిన డిగ్రీ కళాశాలను తిరిగి ఇక్కడే ఏర్పాటు చేసేలా, ఇందుకు తగ్గ సాంకేతిక, పాలన సంబంధ అనుమతులు సాధించారు. తమ హయాంలో (2014 - 19) మధ్య మంజూరైన కాలేజీని ఎలా రద్దు చేస్తారని ఆ రోజు అచ్చెన్న ప్రశ్నించారు. కానీ వైసీపీ నాయకులు వినలేదు. తలా, తోకా లేని నిర్ణయం తీసుకున్నారు. జగన్ ప్రభుత్వం ఎటువంటి ఆలోచనా లేకుండా అప్పటికే మంజూరైన కోటబొమ్మాళి డిగ్రీ కళాశాలను రద్దు చేసింది. ఇందుకు స్థానిక విపక్ష నాయకుల అతి మాత్రమే కారణం. తరువాత అచ్చెన్నాయుడు తన ఎన్నికల ప్రచారంలో భాగంగా కోటబొమ్మాళిలో డిగ్రీ కాలేజీ ఏర్పాటు విషయమై విద్యార్థులకు హామీ ఇచ్చారు. ఇచ్చిన హామీ మేరకు రద్దయిన కాలేజీకి సంబంధించి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుతో చర్చించి తిరిగి అనుమతులు సాధించి ఇక్కడి విద్యార్థులకు సంక్రాంతి పండుగ కానుకగా అందించారు. దటీజ్ అచ్చెన్న.

## ఆనందోత్సవాల్లో కూటమి నేతలు

కూటమి ప్రభుత్వం బాధ్యతలు అందుకున్న రోజు నుంచి విద్యకు అత్యంత ప్రాధాన్యం ఇస్తూ, యువతకు ఉన్నత విద్యా అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో పనిచేస్తోంది. అదే లక్ష్యంలో భాగంగా టెక్కలి నియోజకవర్గంలోని కోటబొమ్మాళి మండల వాసులకు ఓ గొప్ప వరం ఇచ్చింది. డిగ్రీ కళాశాల పునరుద్ధరణ కావడంతో త్వరలోనే ఇక్కడి విద్యార్థులకు తమ స్వస్థలంలోనే ఉన్నత విద్యను అభ్యసించే అవకాశం లభించనుంది. వారి ఆకాంక్షలు నెరవేరనున్నాయి. కూటమి ప్రభుత్వం వెలువరించిన తాజా నిర్ణయంతో నియోజకవర్గ ప్రజలు, విద్యార్థులు, తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా నియోజకవర్గ ప్రజల తరపున మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు.. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ముఖ్యమంత్రి దూరదృష్టి, విద్యాపరమైన ప్రాధాన్య విధానాల వల్లే కోటబొమ్మాళికి డిగ్రీ కళాశాల సాధ్యమైందని మంత్రి అచ్చెన్న పేర్కొన్నారు.



# పలాసలో.. గన్ కల్చర్

* రైల్వే పార్కింగ్ వేలం విషయంలో ఇరువర్గాల మధ్య గొడవ * ఓ వర్గాన్ని తుపాకితో బెదిరించినట్టు సమాచారం * కాశీబుగ్గ పోలీసులకు ఫిర్యాదు చేసిన మరో వర్గం * లోతుగా విచారణ చేపడుతున్న పోలీసులు

**శ్రీకాకుళం క్రైం, జనవరి 10 (వార్త):** పలాసలో గన్ కల్చర్ ఆందోళనకు గురిచేస్తోంది. ఒకప్పుడు పలాసలో ఈ కల్చర్ అధికంగా ఉండేది. పోలీసుల చర్యల వల్ల రానురాను అది తగ్గుముఖం పట్టింది. అయితే ఇటీవల జరుగుతున్న ఒకటి రెండు సంఘటనలు మళ్లీ జంట పట్టణ ప్రజలకు నిద్రలేకుండా చేస్తోంది. కాశీబుగ్గలోని రైల్వే ద్విచక్ర వాహనాల పార్కింగ్ విషయంలో ఇరువర్గాల మధ్య గొడవ జరగ్గా, ఓ వర్గం మరో వర్గాన్ని నాటు తుపాకీతో బెదిరించినట్టు సమాచారం. దీంతో కొత్తగా వేలం దక్కించుకున్న వారు కాశీబుగ్గ పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు నాటుతుపాకీతో పాటు మారణాయుధాలను స్వాధీనం చేసుకున్నట్టు తెలిసింది. ఈ నాటు తుపాకి ఎక్కడి నుంచి తెచ్చారు, ఎవరు తెచ్చారు తదితర అంశాలపై విచారణ చేస్తున్నట్టు సమాచారం. కాగా, పలాస నియోజకవర్గంలోని మందస మండలంలో మహేంద్రతనయ కొండలు ఉన్నాయి. ఈ కొండల్లో అటవీ జంతువులను ఎక్కువగా ఉంటాయి. వీటిని వేటాడేందుకు నాటు తుపాకులను గతంలో వాడేవారు. అయితే తుపాకీతో బెదిరింపు విషయాన్ని కాశీబుగ్గ పోలీసులు సీరియస్‌గా తీసుకున్నట్టు తెలిసింది.









## జగన్నాథ సాగరం కబ్జా.. క్షమించరాని నేరం


* ఈ ప్రాంతంలో కబ్జాదారులు వేసిన ప్లాట్లు కొనుగోలు చేయొద్దు
* మేం అధికారంలోకి వస్తే కబ్జాలు పూర్తిగా తొలగిస్తాం
* మాజీ మంత్రి సీదిరి అప్పలరాజు
* పెద్ద చెరువు ఆక్రమణలు పరిశీలించిన వైసీపీ నేతలు

## అమృత్ భారత్‌కు సిక్కోల్‌లు ఐదు హాల్ట్‌లు

* శ్రీకాకుళం, పలాస, సోంపేట, ఇచ్ఛాపురం స్టేషన్లలో స్టాపేజీలు
* రైల్వే మంత్రితో కేంద్ర మంత్రి రామ్మోహన్ పలుమార్లు భేటీ
* ప్రధాని మంత్రి మోదీకి కృతజ్ఞతలు తెలిపిన రామ్మోహన

లోపల పేజీల్లో

# అంబేద్కర్ ఆశయాలు కొనసాగించాలి



**సరుబుజ్జిలి, జనవరి 10(వార్త):** భారత రాజ్యాంగ రూపకర్త డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలని వైఎస్ఆర్ సి పి విజయనగరం జిల్లా పార్లమెంటరీ పార్టీ పరిశీలకులు రాష్ట్ర కార్యదర్శి కిల్లి వెంకట గోపాల సత్యనారాయణ కోరారు పురుషోత్తపురం పంచాయతీ పరిధిలోని ఫకీర్ సాహిబ్ పేట దళితవాడలో ఏర్పాటుచేసిన అంబేద్కర్ విగ్రహాన్ని శనివారం ఆవిష్కరించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత దేశ చరిత్రలోనే శిరస్మర నియంగా నిలిచిన మహా వ్యక్తి అంబేద్కర్ మాత్రమేనని కొనియాడారు. బడుగు, బలహీనవర్గాల ఆశాజ్యోతి, బహు ముఖ ప్రజ్ఞాశాలి అంబేద్కర్ సేవలు మరువలేని అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ ఉపసర్పంచ్ పైడి నరసింహ అప్పారావు, పలువురు కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# ఫ్లైఓవర్‌పై బస్సులు.. రోడ్డుపై ప్రయాణికులు

**-తిలారు పరిసర ప్రాంతాల ప్రజల ఇక్కట్లు**





**జలుమూరు, జనవరి 10(వార్త):** తిలారు రైల్వే వంతెన వద్ద నిర్మించిన ఫ్లైఓవర్ బ్రిడ్జి వాహనాల రాకపోకలకు ఉపశమనంగా మారినా, స్థానిక ప్రజలకు మాత్రం శాపంగా మారిందనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఫ్లైఓవర్ ప్రారంభంతో జాతీయ రహదారిపై ట్రాఫిక్ సమస్యలు తగ్గాయని అధికారులు, ప్రయాణికులు సంతోషం వ్యక్తం చేస్తున్నప్పటికీ, తిలారు గ్రామానికి వెళ్లే విద్యార్థులు, వృద్ధులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఆర్టీసీ బస్సులు, ఆటోలు ఫ్లైఓవర్ పై నుంచి నేరుగా వెళ్లిపోతుండటంతో గ్రామానికి దిగాల్సిన వందలాది మంది ప్రయాణికులు దూరంగా దిగాల్సిన పరిస్థితి నెలకొంది. ముఖ్యంగా ఆర్టీసీ బస్సుల స్టేజ్ సమస్య తీవ్రంగా మారింది. కొన్ని బస్సులు ఫ్లైఓవర్ మధ్యలో అనధికారికంగా ఆపుతుండగా, మరికొన్ని బస్సులు ఆపకుండా వెళ్లిపోవడంతో విద్యార్థులు రోజూ ఇబ్బందులు పడుతున్నారు. పాఠశాలలు, కళాశాలలకు వెళ్లే విద్యార్థులు సమయానికి చేరుకోలేక ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అలాగే మూడు నియోజకవర్గాల ప్రజలకు ప్రధాన రవాణా కేంద్రంగా ఉన్న తిలారు రైల్వే స్టేషన్‌కు వెళ్లేందుకు కూడా ప్రయాణికులు తీవ్ర అవస్థలు ఎదుర్కొంటున్నారు. ఫ్లైఓవర్ కారణంగా సరైన దిగువ మార్గాలు, బస్సు స్టేజీలు లేకపోవడం వల్ల వృద్ధులు, మహిళలు నడిచి వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఈ పరిస్థితిపై స్థానిక ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తూ, ప్రజాప్రతినిధులు మరియు అధికారులు వెంటనే స్పందించి శాశ్వత పరిష్కారం చూపాలని డిమాండ్ చేస్తున్నారు. ఫ్లైఓవర్ కింద సరైన బస్సు స్టేజ్ ఏర్పాటు చేయడం, గ్రామానికి అనుసంధానంగా సర్వీస్ రోడ్లు అభివృద్ధి చేయడం, ఆర్టీసీ బస్సులు తప్పనిసరిగా ఆపేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. అభివృద్ధి పేరుతో ప్రజల జీవితాలు మరింత కష్టంగా మారకూడదని, ఫ్లైఓవర్ నిజంగా వరంగా మారాలంటే స్థానికుల సమస్యలకు తక్షణమే పరిష్కారం అవసరమని వారు స్పష్టం చేస్తున్నారు.

## సంస్కృతి, సంప్రదాయాలే 'సంక్రాంతి'



**మందస, జనవరి 10(వార్త):** సంస్కృతి, సంప్రదాయాల మేళవింపే 'సంక్రాంతి' అని ప్రధానోపాధ్యాయుడు మార్పు జగన్మోహనరావు అన్నారు. లింబుగాం మండల పరిషత్ ప్రాథమిక ఆదర్శ పాఠశాలలో ముందస్తు సంక్రాంతి పండుగ సంబరాలు కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతీ ఏటా ధాన్యం పంట పండించిన అనంతరం జనవరిలో ఎంతో ఘనంగా నిర్వహించే సంక్రాంతి పండగకు ఎంతో ప్రాధాన్యత ఉందన్నారు. సంక్రాంతి పండుగ, సంబరాలు జరుపుకొనే విధానం, విశిష్టత విద్యార్థులకు తెలియజేశారు. సీనియర్ ఉపాధ్యాయులు పిన్నిటి కొండలరావు, గున్న రాజు, దున్న మన్మథరావు, పూజారి తాతారావు, అంగన్ వాడీ కార్యకర్త మామిడి కృష్ణవేణి, సార గీతారాణి, పాఠశాల ఆయా పులారి లక్ష్మమ్మ తదితరులు పాల్గొన్నారు. విద్యార్థినీ, విద్యార్థులకు మిఠాయిలు పంపిణీ చేశారు. 9రోజుల సెలవులకు సంబంధించి హెూమ్ వర్క్ ఉపాధ్యాయులు ఇచ్చి, సెలవులను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## రైతులకు ఎరువుల పంపిణీ



**జి.సిగడాం, జనవరి 10(వార్త):** వాండ్రంగి గ్రామంలోని రైతులకు ఎరువుల పంపిణీ చేసినట్లు మండల వ్యవసాయ అధికారి బెందు బాబ్జి తెలిపారు. శనివారం గ్రామ సర్పంచ్ సాకేటి నాగరాజు, ఎఎంసీ ఉపాధ్యక్షుడు బురాడ వెంకట రమణ మాట్లాడుతూ ప్రభుత్వం నుంచి మంజూరైన ఎరువుల బస్తాలను రైతులకు అందజేస్తున్నామని చెప్పారు.గ్రామాల్లోని రైతు సేవా కేంద్రాల వద్ద సిబ్బంది ద్వారా రైతులకి యూరియ ఎరువులను ఇవ్వడం జరిగిందన్నారు. ఈ పంపిణీకార్యక్రమంలో అగ్రికల్చర్ అసిస్టెంట్ హేమంత్ కుమార్ ఉన్నారు.

## కేసుపురంలో త్యాగరాజు స్వామి ఉత్సవాలు



**ఇచ్ఛాపురం, జనవరి 10(వార్త):** కేసుపురంలో మహతి సాంస్కృతిక కళా సేవా సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న త్యాగరాజు స్వామి 179 ఆరాధన మహోత్సవాలు మూడు రోజుల కార్యక్రమంలో భాగంగా మొదటి రోజు ఉదయం స్వామి వారి పూజ కార్యక్రమంలో సంస్థ అధ్యక్షులు రంగాల జానకిరామ్ రెడ్డి జ్యోతి ప్రజ్వలన పూజ కార్యక్రమం తరువాత చిత్ర పటం, వేసాధారణ, కోలాటాలు, నాదశ్వరము, మేళా తాళలతో 1000 మంది భక్తులతో ఘనంగా నిర్వహించారు. అనంతరం పంచరత్న సేవ కార్యక్రమం డాక్టర్ మావడూరు సత్యనారాయణ శర్మ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ప్రవచనకర్త విశాఖపట్నం వాస్తవ్యులు భాస్కరభట్ల సత్య ప్రసాద్ ప్రవచనాన్ని అందరు ఆకట్టుకుంది. తదుపరి శాస్త్రీయ సంగీత కచేరి డిలక్ష్మి శ్రోతలను ఆకట్టుకుంది. కార్యక్రమంలో ఇచ్ఛాపురం ఎమ్మెల్యే బెందళం అశోక్, ఎంపీపీ బోర పుష్ప, మాజీ ఎంపీపీ దక్కత ఢిల్లీ రావు, కారింగి మోహన్‌రావు, సర్పంచులు, ఎంపీటీసీలు, ముఖ్య నాయకులు ప్రాంతీయ కళాకారులు, కళాభిమానులు, కళా సేవకులు భక్తులు పాల్గొన్నారు.

## సోమనాథ్ జ్యోతిర్లింగం మహత్యమైనది



**ఇచ్ఛాపురం, జనవరి 10(వార్త):** సోంనాథ్ స్వాభిమాన్ పర్వ్ కార్యక్రమం సందర్భంగా తారకేశ్వర ఆలయంలో సౌరాష్ట్ర సోమనాథ్ ఆలయం విశిష్టత గూర్చి బీజేపీ ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు. మన దేశం మీద దండేత్తి ఆ ఆలయాన్ని ఎన్నో సార్లు ధ్వంసం చేస్తే దాన్ని పునర్నిర్మించారని వివరించారు. కార్యక్రమంలో బిజెపి జిల్లా కోశాధికారి వల్లంపాటి కృష్ణప్రసాద్, బిజెపి అర్బన్ అధ్యక్షులు సాలిన ఢిల్లీ, ఆనంద్, కార్యకర్తలు, అయ్యప్ప భక్తులు, స్థానికులు హాజరయ్యారు.

## 'సిక్కోలు జానపద కళాజాతర'కు రండి

**మందస, జనవరి 10(వార్త):** 'సిక్కోలు జానపద కళాజాతర'కు తప్పక రావాలని, సిక్కోలు జానపద సాహిత్య కళావేదిక ప్రతినిధులు కోరుతున్నారు. ఈ మేరకు వారు మందస, పలాస, వజ్రపుకొత్తూరు, సోంపేట, కవిటి, ఇచ్ఛాపురంలతో పాటు ఇతర ప్రాంతాల్లో పర్యటిస్తున్నారు. ప్రముఖులు, కళాకారులు, నాయకులు, రాజకీయ నాయకులు, ఉద్యోగులను కలసి ప్రత్యేకంగా కళా జాతరకు రావాలని ఆహ్వానిస్తున్నారు. రాజాం గ్రామంలో జరగబోయే సిక్కోలు జానపద కళాజాతర కార్యక్రమానికి చిన్నబహాడపల్లి గ్రామ కళాకారులకు, సరియాపల్లి సర్పంచ్ బత్తిని వెంకట కు ఆహ్వానం పలికారు. కార్యక్రమంలో సిక్కోలు జానపద సాహిత్య కళా వేదిక ప్రతినిధులు మామిడి కృష్ణారావు, పులారి పితాంబరం వారికి ఆహ్వాన పత్రిక అందజేశారు. అనంతరం సర్పంచ్ వెంకట, కళాకారులు మాట్లాడతూతూ తప్పకుండా కార్యక్రమం విజయవంతం చేస్తామని హామీ ఇచ్చారు.



# సిక్కోలులో మెగాస్టార్ మేనియా!

**- టీషర్టులు, జెండాలు, టోపీలు ఆవిష్కరించిన అభిమానులు**

**-జిల్లా చిరంజీవి యువత ఆధ్వర్యంలో వేడుకలు**



**శ్రీకాకుళం టౌన్, జనవరి 10(వార్త):** సంక్రాంతికి విడుదల కాబో తున్న మెగాస్టార్ చిరంజీవి నటించిన మన శంకరవరప్రసాద్ గారు సినిమా సందడి శ్రీకాకుళంలో ముందుగానే మొదలైంది. అఖిల భారత చిరంజీవి యవత వ్యవస్థాపక అధ్యక్షుడు రవణం స్వామినాయుడు సూచ న మేరకు శ్రీకాకుళం జిల్లా చిరంజీవి యువత ఆధ్వర్యంలో శనివారం వేడుకలను నిర్వహించారు. అందులో భాగంగా సినిమా యూనిట్ అంద జేసిన టీషర్టులు, జెండాలు, టోపీల ఆవిష్కరణ కార్యక్రమాన్ని అఖిల భారత చిరంజీవి యువత వర్కింగ్ ప్రెసిడెంట్ తైక్వాండో శ్రీను ఆధ్వర్యంలో చేపట్టారు. కార్యక్రమంలో మెగాస్టార్ చిరంజీవి సీనియర్ అభి మానులు మెట్ట నాగరాజు, వైశ్యరాజు మోహన్, జి.వి.నరసింహం, సహార కృష్ణ, మెగా ఫ్యామిలీ అభిమాన సంఘాల నాయకులు మజ్జి గౌతమ్, తైక్వాండో నవీన్, జోగిపాటి వంశీ, పెయ్యల చంటి, తేజ, గిరి, విజయ్, శీర రాజు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల్లో పోటీతత్వానికి పోటీ పరీక్షలు దోహదం



**మందస, జనవరి 10(వార్త):** విద్యార్థులలో పోటీతత్వం పెరగడానికి పోటీ పరీక్షలు ఎంతోగానో ఉపయోగపడతాయని మందస ఎస్ఐ కె.కృష్ణప్రసాద్ అన్నారు.

బాలిగాంలో జరిగిన జాతీయ యువజన ఉత్సవాల్లో భాగంగా జిల్లా స్థాయి హైస్కూల్ క్విజ్ పోటీలు ఘనంగా జరిగాయి. కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచే చక్కని ప్రణాళికలు సిద్ధం చేసుకుని చదువుకోవాలన్నారు. పోటీతత్వం, కృషి, పట్టుదలతో చదివితే విజయానికి చేరువవుతారని పేర్కొన్నారు. వివేకానందుని ఆశయాలను అందరూ పాటించాలని, ఆయన జాతికి అండగా నిలిచిన ఒక ధ్రువ తార అని కొనియాడారు. అంతకు ముందు స్వామి వివేకానంద జయంతి సందర్భంగా సందర్భంగా పలు పాఠశాలల నుండి సుమారు 70టీములు పోటీల్లో పాల్గొన్నాయి. మొదటి బహుమతి, 3వ బహుమతిని హరిపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, 2వ బహుమతిని హరిపురం గీతం హై స్కూల్, 4వ బహుమతి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, 5వ బహుమతి లొహరిబంద జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, 6వ బహుమతి కాశీబుగ్గ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, 7వ బహుమతి కొత్తపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, 8వ బహుమతి సోంపేట ఎస్వీడీ కోచింగ్ సెంటర్ టీంలు గెలుచుకున్నారు. కార్యక్రమంలో మందస సబ్ ఇన్స్పెక్టర్ కె.కృష్ణ ప్రసాద్ తో పాటు గ్రామ పెద్దలు చేతుల మీదుగా విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో గ్రామ ప్రజలు, పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయులు, యువత పాల్గొని విజయవంతం చేశారు.

# సీజనల్ వ్యాధులపై అప్రమత్తం

**సారవకోట, జనవరి 10(వార్త):** సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సారవకోట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పీహెచ్సీ) వైద్యురాలు సౌమ్య సూచించారు. శనివారం సారవకోట మండలంలోని వెంకటాపురం గ్రామంలో నిర్వహించిన వైద్య శిబిరంలో ఆమె ఈ మేరకు అవగాహన కల్పించారు. ఈ శిబిరంలో గ్రామ పంచాయతీ పరిధిలోని ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి ఉచితంగా మందులు అందజేశారు. ముఖ్యంగా జ్వరాలు, జలుబు, దగ్గు, డయేరియా వంటి సీజనల్ వ్యాధుల లక్షణాలను గుర్తించి తగిన చికిత్స అందించినట్లు తెలిపారు. అనంతరం ప్రజలను ఉద్దేశించి మాట్లాడిన డాక్టర్ సౌమ్య, శుభ్రత పాటించడం, శుద్ధి చేసిన నీటిని మాత్రమే తాగడం, దోమల నివారణ చర్యలు తీసుకోవడం ద్వారా సీజనల్ వ్యాధులను నివారించవచ్చని వివరించారు. ఆరోగ్యంలో చిన్న లక్షణాలు కనిపించినా నిర్లక్ష్యం చేయకుండా వెంటనే వైద్యులను సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొని గ్రామస్థులకు సహకారం అందించారు. గ్రామ ప్రజలు వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకుని సంతృప్తి వ్యక్తం చేశారు.




## పదో తరగతి విద్యార్థులకు టాలెంట్ పరీక్ష



**జలుమూరు, జనవరి 10(వార్త):** చల్లవానిపేట జడ్పీ పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు టాలెంట్ పరీక్షలను శనివారం నిర్వహించారు. ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో ఓ ఫౌండేషన్ తరపున నిర్వహించిన ఈ పోటీ పరీక్షలకు విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయుడు ఎం. రామారావు పరీక్షల నిర్వహణను పర్యవేక్షించారు. నియోజకవర్గ స్థాయిలో నిర్వహించిన ఈ టాలెంట్ పరీక్షల్లో మొత్తం 57 మంది విద్యార్థులు పాల్గొన్నట్లు నిర్వాహకులు తెలిపారు. పోటీ పరీక్షల్లో ప్రతిభ కనబర్చిన విద్యార్థుల్లో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించిన వారికి నిర్వాహకులు బహుమతులు అందజేసి అభినందించారు. ఈ పరీక్షలు విద్యార్థుల్లో పోటీ భావనను పెంపొందించి, వారి ప్రతిభను వెలికితీయడానికి దోహదపడతాయని ఉపాధ్యాయులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, ఫౌండేషన్ ప్రతినిధులు పాల్గొని విద్యార్థులను ప్రోత్సహించారు.

## సారవకోట పోలీస్‌స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన డీఎస్పీ



**సారవకోట, జనవరి 10(వార్త):** సారవకోట పోలీస్ స్టేషన్‌ను టెక్కలి డీఎస్పీ లక్ష్మణ రావు శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్టేషన్ పరిధిలోని క్రైమ్ రేటు, రోడ్డు ప్రమాదాల పరిస్థితి, సిబ్బంది హాజరు, రికార్డుల నిర్వహణ తదితర అంశాలను ఆయన సవివరంగా పరిశీలించారు. నేరాల నియంత్రణలో పోలీసుల పనితీరుపై సమీక్ష నిర్వహించిన డీఎస్పీ, ప్రజలకు మెరుగైన సేవలు అందించే దిశగా మరింత చురుకుగా పనిచేయాలని సూచించారు. ముఖ్యంగా గంజాయి, మత్తు పదార్థాల వినియోగం, అక్రమ రవాణా నిర్మూలనకు కఠిన చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ అంశంలో ప్రత్యేక దృష్టి సారించి, గస్తీని పెంచాలని, అనుమానాస్పద కార్యకలాపాలపై వెంటనే స్పందించాలని సిబ్బందికి ఆదేశించారు. ప్రజల భద్రతే పోలీసుల ప్రధాన బాధ్యత అని పేర్కొంటూ, చట్టసవ్యస్థల పరిరక్షణలో నిర్లక్ష్యం వహించవద్దని హెచ్చరించారు. ఈ తనిఖీ కార్యక్రమం ద్వారా స్టేషన్ పనితీరును మరింత మెరుగుపర్చేలా అవసరమైన సూచనలు, ఆదేశాలు ఇచ్చినట్లు అధికారులు తెలిపారు.


## పాస్‌పుస్తకాల పంపిణీ వేగవంతం చేయాలి



**నరసన్నపేట, జనవరి 10(వార్త):** ప్రభుత్వ ఆదేశాల మేరకు రాజముద్రతో కూడిన పట్టాదారు పాస్‌పుస్తకాల పంపిణీ కార్యక్రమాన్ని వేగవంతం చేయాలని నరసన్నపేట తహశీల్దార్ సత్యనారాయణ అధికారులకు సూచించారు. శనివారం యారబాడు, ఉర్లాం, కంబకాయ, కరగాం రెవెన్యూ గ్రామాలలో ఆయన పర్యటించి పంపిణీ ప్రక్రియను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ, పాస్‌పుస్తకాల పంపిణీ బాధ్యతలను పంచాయతీ మరియు రెవెన్యూ కార్యదర్శులకు అప్పగించినట్లు తెలిపారు. అర్హులైన ప్రతి రైతుకు ఈరోజే శత శాతం పాస్‌పుస్తకాలు అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పంపిణీ ప్రక్రియలో ఎలాంటి నిర్లక్ష్యం ఉండకూడదని స్పష్టం చేశారు. గ్రామస్థాయిలో రెవెన్యూ సిబ్బంది సమన్వయంతో పని చేసి, రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పంపిణీ పూర్తి చేయాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో సంబంధిత రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా స్వామి వివేకానంద జయంతి

**సోంపేట జనవరి 10(వార్త):** స్వామి వివేకానంద జయంతి వేడుకను పట్టణంలోని శ్రీశైల వీధిలో గల శ్రీరామకృష్ణ మందిరంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి వివేకానంద తో పాటు రామకృష్ణ పరమహంస శారదా మాతల అష్టోత్తర శతనామ పూజలు, భగవద్గీత పారాయణం, భక్తి గీతాలు, విష్ణు సహస్రనామాలు తదితర కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రామకృష్ణ సేవా సమితి కార్యదర్శి గరుడాచలం శంకర్రావు అప్పారావు రెల్ల నారాయణ గేదెల రామకృష్ణ కొంచాడా వేణు బొమ్మిడి చంద్రశేఖర్ రాఘవ పాత్రో ఆట్ల చంద్రశేఖర్ బసవ శ్రీధర్ పలువురు మహిళా భక్తులు పాల్గొన్నారు.



జాతీయ
వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం

## సెల్‌ఫోన్ దొంగ అరెస్టు

**- పలాస జీఆర్పీ ఆధీనంలో నిందితుడు**

**పలాస, జనవరి 10 (వార్త):** సెల్ ఫోన్ దొంగ అరెస్ట్ చేసి పలాస జిఆర్పి పోలీసుల ఆధీనంలో నిందితుడు. శనివారం పలాస రైల్వే స్టేషన్లో ప్లాట్ఫారం నెంబర్ 2 సూపర్డెంట్ ఆఫీస్ ముందు పలాస జిఆర్పి పోలీస్ స్టేషన్ పరిధిలో శ్రీకాంత్ శేఖర్ దాస్ అలియాస్ మున్నా జగన్నాధపురం గ్రామం ఒడిస్సా అనే అనుమానితుని పట్టుకొనే విచారించారు. సమయంలో సదరు సెల్ఫోన్ నిందితుడు పలాస రైల్వే పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన నేరాలు వివరించారు. నిందితుడు వద్ద ఉన్న పలాస రైల్వే పోలీస్ స్టేషన్ క్రైమ్ కు సంబంధించిన 6 ఫోన్లు రికవరీ చేశారు. నిందితుడుపై తదుపరి చర్య నిమిత్తం విశాఖపట్నం రైల్వే కోర్టుకి తలించామని జి ఆర్ పి పోలీసులు తెలిపారు.



# తల్లిదండ్రులు సమాజానికి మార్గదర్శకులు

**పలాస, జనవరి 10(వార్త):** పలాస కోర్టు ఆవరణలో సీనియర్ సిటిజన్స్, తల్లిదండ్రుల సంక్షేమము, వారికి న్యాయ సహాయము అంశములపై ప్రత్యేక న్యాయ అవగాహన సదస్సును శనివారం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా అధ్యక్షులు పలాస మండల న్యాయ సేవా సంఘం, జూనియర్ సివిల్ జడ్జ్ యు. మాధురి అన్నారు. రిటైర్డ్ ఉద్యోగులు పెద్దలను ఉద్దేశించి శనివారం కోర్ట్ ఆవరణలో ప్రసంగించారు. విశిష్ట అతిథులుగా న్యాయవాద సంఘ అధ్యక్షులు మహమ్మద్ ఫయాజ్ అహ్మద్, కె. లోకేశ్వరరావు న్యాయవాది పాల్గొన్నారు. న్యాయమూర్తి మాట్లాడుతూ జాతీయ న్యాయ సేవా అధికార సంస్థ రూపొందించిన తల్లిదండ్రులు, వయోవృద్ధుల యొక్క న్యాయ సేవలు పథకలు, 2007లో రూపొందించబడిన తల్లిదండ్రుల, వయోధికుల రక్షణ- సంరక్షణ చట్టంపై అవగాహన కల్పించారు. తల్లిదండ్రులు ఎన్నో శారీరక, మానసిక శ్రమలకు తలవొగ్గి తమ జీవితాన్ని, అదేవిధంగా తమ ఆదాయ వనరులను వినియోగించి పిల్లలను బాగా చదివించి, వివాహాలు చేసి వృద్ధిలోకి తెచ్చాక, అటువంటి పిల్లలు తల్లిదండ్రులను ఆదరి వారి పిల్లలు వారిని బాగా చూస్తారు అనే ఉద్దేశంతోఆస్తులను లేదా నగదును వారి పిల్లల పేరుపై బదిలీ చేసి, తదుపరి పిల్లలు తల్లిదండ్రులను ఆదరించనప్పుడు అటువంటి నిరాదరణకు గురి అయితే అటువంటి తల్లిదండ్రులు వారి ఆస్తులను వెనక్కి తీసుకోవచ్చని సెక్షన్ 23 ద్వారా స్థానిక ఆర్డిఓ దగ్గర దరఖాస్తు చేసుకుని తమ తమ ఆస్తులను వెనక్కి తీసుకోవచ్చని తెలియజేశారు. పిల్లలు ప్రేమ అభిమానము గౌరవంతో తల్లిదండ్రులను తమ పిల్లలుగా భావించి సాకాలని, పిల్లలు హక్కులు పొందాలి అనుకునే ముందే బాధ్యతలను కూడా నిర్వహించాలని న్యాయ మూర్తి తెలిపారు. వయోధికులను, తల్లిదండ్రులను తగినంత గౌరవ మర్యాదలతో హుందాగా జీవించే విధంగా చూడాలని, పెద్దలే సమాజంలో



తదుపరి తరాలకు మార్గదర్శకమని, తల్లిదండ్రుల యొక్క అనుభవాలే పిల్లలకు చక్కటి జీవిత పాఠాలని, తల్లిదండ్రులు వేసిన మార్గంలో హాయిగా నడిచి కుటుంబమంతా సుఖ సంతోషాలతో ఉంటే సమాజము తదుపరి దేశము బాగుంటుందని తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో పారా లీగల్ వాలంటీర్ సునీల్ కుమార్, పలాస రిటైర్డ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు ఎం. అప్పారావు, పదవీ విరమణ పొందిన లెక్చరర్లు రెవెన్యూ అధికారులు వివిధ శాఖలలో పనిచేసి పదవీ విరమణ పొందిన ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ బాలికల వసతిగృహంలో ఘనంగా సంక్రాంతి వేడుకలు



**నరసన్నపేట, జనవరి 10(వార్త):** నరసన్నపేటలోని సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలోని ఎస్సీ బాలికల వసతి గృహంలో సంక్రాంతి వేడుకలను శనివారం ఉదయం ఘనంగా నిర్వహించారు. సంప్రదాయ పద్ధతుల్లో నిర్వహించిన ఈ కార్యక్రమంలో విద్యార్థినిల ఉత్సాహం వెల్లివిరిసింది. ఈ వేడుకలకు టీడీపీ నరసన్నపేట నియోజకవర్గ కన్వీనర్ బగ్గు అర్చన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన భోగి మంటలు, హరిదాసుల అలంకరణలు అందరినీ ఆకట్టుకున్నాయి. విద్యార్థినిలు సంప్రదాయ దుస్తుల్లో పాల్గొని పండుగ వాతావరణాన్ని మరింత రంజింపజేశారు. సాంఘిక సంక్షేమ శాఖ అధికారి సూర్య ప్రభ ఆధ్వర్యంలో కార్యక్రమాలు నిర్వహించగా, వసతి గృహ ప్రాంగణంలో విద్యార్థినిలు వేసిన రంగవల్లులు చూడముచ్చటగా ఉన్నాయని బగ్గు అర్చన ప్రశంసించారు. పండుగల ద్వారా భారతీయ సంస్కృతి, సంప్రదాయాలు తెలుసుకునే అవకాశం విద్యార్థినులకు లభిస్తుందని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో వసతి గృహ సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థినులు పెద్ద సంఖ్యలో పాల్గొని సంక్రాంతి వేడుకలను ఆనందంగా జరిపారు.

## నరసన్నపేటలో ఆక్రమణలపై చర్యలు తీసుకోండి

**-వైసీపీ నేతల డిమాండ్**



**నరసన్నపేట, జనవరి 10(వార్త):** నరసన్నపేటలో జరుగుతున్న అక్రమ ఆక్రమణలపై వైసీపీ నేతలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం సాయంత్రం నియోజకవర్గ వైసీపీ నేత, జడ్పీటీసీ సభ్యుడు ధర్మాన కృష్ణ చైతన్య ఆధ్వర్యంలో పలువురు పార్టీ నాయకులు తహశీల్దారు సత్యనారాయణను కలిసి ఈ విషయాన్ని లిఖితపూర్వకంగా వివరించారు. పట్టణంలో ప్రభుత్వ స్థలాలు, రహదారులు, ప్రజా వినియోగానికి ఉద్దేశించిన ప్రాంతాలను విచ్చలవిడిగా ఆక్రమిస్తున్నారని వారు ఆరోపించారు. ఈ అక్రమాలకు అడ్డుకట్ట వేయడంలో రెవెన్యూ అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని, ఇప్పటివరకు ఎందుకు కఠిన చర్యలు తీసుకోవడం లేదో స్పష్టత ఇవ్వాలని తహశీల్దారును ప్రశ్నించారు. ఇప్పటికే జిల్లా కలెక్టర్‌కు కూడా ఫిర్యాదు చేసినప్పటికీ, క్షేత్రస్థాయిలో మాత్రం ఎలాంటి చర్యలు కనిపించడం లేదని వైసీపీ నేతలు అసంతృప్తి వ్యక్తం చేశారు. ఆక్రమణల వల్ల పట్టణ అభివృద్ధి కుంటుపడుతోందని, ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. అక్రమ నిర్మాణాలను వెంటనే తొలగించి, బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. అధికారులు తక్షణమే స్పందించకపోతే ప్రజా ఉద్యమాలకు దిగుతామని హెచ్చరించారు. నరసన్నపేట పట్టణాన్ని ఆక్రమణల నుంచి విముక్తం చేయాలని, ప్రజల హక్కులను కాపాడాలని నాయకులు కోరారు.

## ఆదివాసీ గ్రామాల్లో సంక్రాంతి సంబరాలు



**పలాస, జనవరి 10(వార్త):** పలాస మండలం లోత్తూరు పంచాయతీ డెర్లీ, చింత వీధి గ్రామాలలో ఆదివాసీలతో గ్రీన్ ఆర్మీ చిన్న ,పెద్దలతో సంక్రాంతి సంబరాలు ముందస్తుగా శనివారం జరుపుకున్నారు. సంక్రాంతి సంబరాలు జరుపుకోనా వారికి అవసరమగు చలి దుప్పట్లు, బట్టలు మిఠాయిలు ఇచ్చి వాళ్ళతో కాసేపు ముచ్చటించారు. ఈ సందర్భంగా గ్రీన్ ఆర్మీ అధ్యక్షులు బోనేల గోపాల్ మాట్లాడుతూ సంక్రాంతి పండుగ అందరి జీవితాల్లో సుఖసంతోషాలు పండాలని, భోగభాగ్యాలు కలగాలని మనస్ఫూర్తిగా కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ అధికారి పొట్నూరు శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు దాసరి శ్రీనివాసరావు, గేదెల జగదీశ్వరరావు, రైల్వే అధికారులు డి. దామోదర్, దివాకర్ ,పలాస యూత్ అసోసియేషన్ నక్క అనిల్ కుమార్, గ్రీన్ ఆర్మీ సభ్యులు నీలాపు లక్ష్మీనారాయణ, ఆదివాసి సంఘ నాయకులు సవర ధర్మారావు, భరద్వాజ్, లలిత కుమారి తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా వైస్సార్సీపీ ప్రతినిధులతో శ్యామ్ భేటీ

**ఇచ్ఛాపురం, జనవరి 10(వార్త):** ఇచ్ఛాపురం నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్తగా సాడి శ్యాంప్రసాద్ రెడ్డి నియామకం తరువాత పార్టీ పెద్దల ఆశీర్వాదం కోసం శ్యాంప్రసాద్ రెడ్డి పర్యటనలో భాగంగా జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ధర్మాన కృష్ణదాస్ , ధర్మాన ప్రసాదరావు, తమ్మినేని సీతారాం , డా" సీదిరి అప్పలరాజు లను కలసి ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ సందర్భంగా నాయకులను శ్యాంప్రసాద్ రెడ్డి సాలువలతో సత్కరించారు. ధర్మాన సోదరులు, తమ్మినేని, డా" అప్పలరాజు లు శ్యాంప్రసాద్ రెడ్డి నుద్దేశించి పార్టీ పటిష్టతకు పలు సూచనలు చేసారు. సమన్వయకర్తగా తన ఎంపికకు సహకరించిన పెద్దలకు శాలువాలతో సత్కరించి కృతజ్ఞతలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో వైకాపా బి.సి విభాగం రాష్ట్ర కార్యదర్శి నర్తు నరేంద్రయాదవ్, పలాసపురం సర్పంచ్ తడక జోగారావు, వైకాపా రాష్ట్ర మైనార్టీసెల్ ప్రధాన కార్యదర్శి.ప్రత్తి అన్వేష్, ఎస్.సి సెల్ రాష్ట్ర కార్యదర్శి సల్ల దేవరాజు తదితరులు పాల్గొన్నారు.



## నేషనల్ మజ్దూర్ యూనియన్ రాష్ట్ర ప్రచార కార్యదర్శిగా పినకన వాలి



**పలాస, జనవరి 10(వార్త):** నేషనల్ మజ్దూర్ యూనియన్ రాష్ట్ర ప్రచార కార్యదర్శిగా పినకాన వాలి పదవీ బాధ్యతలు స్వీకరిస్తున్న సందర్భంగా ఆయనను పలువురు నాయకులు శనివారం సన్మానించారు. రాష్ట్ర ఎన్నికలు డిసెంబరులో నిర్వహించినా, ఈ నెల 5న ఎన్నికల ఫలితాలు రాగా, రాష్ట్ర కార్యదర్శిగా పినకన వాలిని ప్రకటించారు. ఈ మేరకు వాలిని పార్వతీపురం మన్యం జిల్లా డిపో నాయకులు కలిసి వాలికి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో సాలూరు, విజయనగరం డిపోలకు చెందిన నాయకులు, ఇతర ప్రాంతాల నాయకులు, పలాస ఆర్టీసీ డిపో నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు మందసలో 'గంగారత్నం' సంతాప సభ



**మందస, జనవరి 10(వార్త):** మందసకు చెందిన ఆదర్శ కుటుంబం మామిడి గంగారత్నం సంతాప సభ ఈ నెల 11న మందస పట్టణంలోని సాహుబ్రాహ్మణవీధిలో నిర్వహించనున్నారు. గంగారత్నం మరణించిన అనంతరం ఆమె నేత్రాలను దానం చేశారు. ప్రముఖ రచయిత మామిడి కోదండరావు మాతృమూర్తి గంగారత్నం. ఊపిరితిత్తుల వ్యాధితో మరణించిన ఆమె సంతాపసభ ఉదయం 9.30గంటలకు జరుగుతుందని కోదండరావు చెప్పారు. ఈ సందర్భంగా అవయవదానం-అపోహలు-శాస్త్రీయ దృక్పదం అనే అంశంపై సదస్సు నిర్వహించబడుతుందని, ప్రజా విజ్ఞానవేదిక కన్వీనర్ మార్పు జగన్మోహనరావు అధ్యక్షతన జరిగే ఈ సదస్సులో జిల్లా అధ్యక్షుడు కుప్పిలి కామేశ్వరరావు ప్రధాన వక్తగా పాల్గొంటారన్నారు. కార్యక్రమాన్ని శ్రేయోభిలాషులు, వివిధ ప్రజాసంఘాల నాయకులు తమ సందేశాలను అందిస్తారన్నారు. కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు కోరారు.

## ఘనంగా జ్ఞానభారతి స్కూల్ 41వ వార్షికోత్సవం



**ఇచ్ఛాపురం, జనవరి 10(వార్త):** జ్ఞానభారతి పాఠశాల 41వ వార్షికోత్సవం పాఠశాల కార్యదర్శి సీఈవో జోహార్ ఖాన్ ఆధ్వర్యంలో అత్యంత ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రభుత్వ విప్, ఇచ్ఛాపురం ఎమ్మెల్యే డాక్టర్ బెందాళం అశోక్ హాజరయ్యారు. జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన వివిధ సాంస్కృతి కార్యక్రమాలను ఆసక్తిగా తిలకించారు. విద్యార్థులు ప్రదర్శించిన వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు విద్యార్థుల తల్లిదండ్రులను ఆహుతులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. సంప్రదాయ, జానపద, ఆధ్యాత్మిక గీతాలకు విద్యార్థులు అత్యద్భుత నృత్య ప్రదర్శన చేశారు. వివిధ రాష్ట్రాలకు చెందిన వేషధారణలతో విద్యార్థుల ప్రదర్శించిన పలు డాన్సులు అందరినీ విశేషంగా ఆకట్టుకున్నాయి. చిన్నారులైన విద్యార్థులు వ్యాఖ్యాతలుగా వ్యవహరిస్తూ వేడుకలను రక్తి కట్టించారు. కార్యక్రమంలో కార్యనిర్వాహక ట్రస్టీ వజ్రపు రమణమూర్తి, మీ ప్రిన్సిపాల్ ఐబీ పండ, మేనేజర్ ప్రమోద్ కుమార్, పరిపాలన అధికారిని సయ్యదా సుల్తానా, ట్రాన్స్పోర్ట్ మేనేజర్ అలీమ్‌ఖాన్, తెలుగుదేశం పట్టణ అధ్యక్షుడు పత్రి తవిటయ్య, రాష్ట్ర రెడ్డిక కార్పొరేషన్ చైర్మన్ కొండ శంకర్ రెడ్డి, కోటి, జానీ, శ్రీను, సుభాష్ రౌలో, కౌన్సిలర్ ఆసి లీలారాణి తదితరులు పాల్గొన్నారు.

## జెయల్ పురంలో ఉచిత మెగా వైద్య శిబిరం

**మెలియాపుట్టి జనవరి 10 (వార్త):** జనసేన పార్టీ నాయకులు రవికుమార్ జన్మదినం సందర్భంగా జలకలింగుపురం గ్రామంలో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు ఆ పార్టీ నాయకులు దుక్క బాలరాజు తెలిపారు. సుడా చైర్మన్ కొరికాన రవికుమార్ జన్మదిన సందర్భంగా జెమ్స్ హాస్పిటల్ సహకారంతో జలకలింగుపురం గ్రామంలో శనివారం ఉచిత వైద్యంతోపాటు రక్తదాన శిబిరంలో యువకులు, జన సైనికులు బ్లడ్ డొనేషన్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు వసుంధర సర్పంచ్ సలాన అప్పలనాయుడు, ఏఎంసి డైరెక్టర్ చింతల ప్రశాంత్, సవర రామమూర్తి, లక్ష్మపురం కిరణ్ కుమార్, టీడీపీ సీనియర్ నాయకులు ఉర్లన వసంత్ కుమార్, బిజెపి నాయకులు సలాన రాఘవరావు, నక్క వెంకటరావు, రాణా జనార్ధనరావు, పత్రి మణికంఠ, కొల్లి వాసు, సవలాపురం చంటి, నల్లకాంతం చిన్నికృష్ణ, దొర విజయ్ కుమార్, పిట్ట హరికృష్ణ, పిట్ట చంద్రశేఖర్, మధుసుధనరావు, మణిక శ్రీను, కొంచాడ శంకరరావు, రవ్వల దుర్యోధన, గొర్ల శ్రీను, కొత్తపల్లి యుగంధర్, రట్టి పాల్గుణ, రవ్వల రామకృష్ణ, వంజంగి రమేష్, గేదెల తవిటినాయుడు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# త్వరలో ఓపెన్ కానున్న ఇండోర్

**-నరసన్నపేటలో ప్రారంభానికి సిద్ధమవుతన్న స్టేడియం**

**నరసన్నపేట, జనవరి 10(వార్త):** నరసన్నపేట పట్టణంలోని ఇండోర్ స్టేడియం పనులు శరవేగంగా కొనసాగుతున్నాయి. వచ్చే నెల తొలి వారంలో స్టేడియాన్ని అధికారికంగా ప్రారంభించేందుకు నిర్వాహకులు సన్నాహాలు చేస్తున్నారు. ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి చేతుల మీదుగా స్టేడియం ప్రారంభోత్సవం నిర్వహించనున్నట్లు తెలిపారు. శ్రీకాకుళం జిల్లాలోనే అతిపెద్ద ఇండోర్ స్టేడియంగా నరసన్నపేట ఇండోర్ స్టేడియం గుర్తింపు పొందింది. ఆధునిక సౌకర్యాలతో నిర్మిస్తున్న ఈ స్టేడియం ద్వారా క్రీడాకారులకు మెరుగైన శిక్షణ అవకాశాలు లభించనున్నాయి. వివిధ ఇండోర్ క్రీడలకు అనువైన వసతులు ఇక్కడ ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు పేర్కొన్నారు. స్టేడియం పరిధిలో జిమ్ సౌకర్యం కూడా ఏర్పాటు చేయనున్నట్లు వైఎంసిఏ సెక్రటరీ చిట్టిబాబు శనివారం వెల్లడించారు. ఈ జిమ్ ద్వారా యువత, క్రీడాకారులు శారీరక దృఢత్వం పెంపొందించుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. ఇండోర్



స్టేడియం ప్రారంభంతో నరసన్నపేటతో పాటు పరిసర ప్రాంతాల యువతకు క్రీడా రంగంలో కొత్త ఉత్సాహం, అవకాశాలు లభిస్తాయని క్రీడాభిమానులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

# అగ్నికుల క్షత్రియ సంఘం నూతన కమిటీ ఎన్నిక



**పలాస, జనవరి 10(వార్త):** అగ్నికుల క్షత్రియ సంఘం మండల నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీలో అగ్నికుల క్షత్రియ సంఘం పెద్దలు, పలాస మండలం మాజీ ఎంపీపీ బత్తిన హేమేశ్వరరావు స్వగృహంలో వజ్రపుకొత్తూరు మండల ఎంపీపీ ప్రతినిధి ఉప్పరపల్లి ఉదయ్ కుమార్ ఆధ్వర్యంలో శనివారం జరిగిన అగ్నికుల క్షత్రియ సంఘం మండల స్థాయి సర్వసభ్య సమావేశం అత్యంత ఉత్సాహభరితమైన వాతావరణంలో జరిగింది. ఈ సమావేశంలో రాబోయే కాలానికి సంబంధించి నూతన మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

### అభివృద్ధికి కట్టుబడి ఉంటాం..

ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు సుధాకర్ మాట్లాడుతూ తమపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించిన సంఘ సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. అగ్నికుల క్షత్రియుల సంక్షేమం కోసం, ముఖ్యంగా యువతకు విద్య, ఉపాధి అవకాశాల కల్పనలో సంఘం అండగా ఉంటుందని పేర్కొన్నారు. కుల బాంధవులందరూ ఐకమత్యంతో ఉండి, సంఘాభివృద్ధికి సహకరించాలని కోరారు. మండలంలోని అగ్నికుల క్షత్రియ కుటుంబాల వివరాలను నమోదు చేయడం, పేద విద్యార్థులకు సంఘం తరపున ప్రోత్సాహకాలు అందించడం వంటి కార్యక్రమాలు చేపట్లు ఉన్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో అగ్నికుల క్షత్రియ సంఘం జిల్లా అధ్యక్షులు మడియా రామకృష్ణ, హేమేశ్వరరావు, దేసయ్య, మదన్ వైయస్సార్ హార్టికల్చర్ యూనివర్సిటీ మాజీ డైరెక్టర్ బత్తిన లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

నూతన కార్యవర్గ సభ్యుల వివరాలు, సభ్యులందరి ఏకాభిప్రాయంతో ప్రకటించారు. మండల అధ్యక్షునిగా బొడ్డపాడు మాజీ ఎంపీటీసీ బొడ్డు సుధాకర్, గౌరవ అధ్యక్షునిగా మాకన్నపల్లి సర్పంచ్ సైన దేసయ్య, ప్రధాన కార్యదర్శిగా గురుదాస్పురం గ్రామానికి చెందిన పాతనపల్లి మాధవరావు, కోశాధికారిగా పోతనాపల్లి మదన్, ఉపాధ్యక్షులుగా నీలావతి గ్రామానికి చెందిన పుచ్చ బాబురావు, కార్యదర్శులుగా కైజోల గ్రామానికి చెందిన తెప్పల గణపతి, మామిడి మెట్టు గ్రామానికి చెందిన గేదెల అప్పలస్వామి, సలహాదారులుగా మాకన్నపల్లి గ్రామానికి చెందిన బత్తిన మాధవరావు, బొడ్డపాడు గ్రామానికి చెందిన బుడత డిల్లేశ్వరరావు, కార్యవర్గ సభ్యులుగా బొడ్డపాడు సర్పంచ్ తామడ మదన్, నీలా నిలవతి సర్పంచ్ సొర్ర తిరుపతిరావు, మామిడిమెట్టు సర్పంచ్ గేదెల సూరి, జడ్పిటిసి ప్రతినిధి మచ్చ ధనరాజ్, గురుదాస్ పురం ఎంపిటిసి ప్రతినిధి గౌరకల షణ్ముఖరావులను ఎన్నుకున్నారు.

# అన్నార్థుల ఆకలి తీర్చేందుకు అన్న క్యాంటీన్ సిద్ధం

**- ఈ నెల 14న నరసన్నపేటలో ప్రారంభం**

**నరసన్నపేట, జనవరి 10(వార్త):** నరసన్నపేట మండల పరిషత్ కార్యాలయ ప్రాంగణంలో నిర్మిస్తున్న అన్నా క్యాంటీన్ ప్రారంభానికి సిద్ధమవుతోంది. క్యాంటీన్ నిర్మాణ పనులు శరవేగంగా కొనసాగుతుండగా, ఇప్పటివరకు 80 శాతం కంటే ఎక్కువ పనులు పూర్తయ్యాయని ఎంపీడీవో కే.ప్రసాదరావు తెలిపారు. ఈ నెల 14వ తేదీన అన్నా క్యాంటీన్‌ను అధికారికంగా ప్రారంభించేందుకు ఏర్పాట్లు పూర్తిచేస్తున్నామని ఆయన వెల్లడించారు. ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి చేతుల మీదుగా క్యాంటీన్‌ను ప్రారంభించడం జరుగుతుందన్నారు. పేదలు, నిరుపేదలు, కార్మికులు, ప్రయాణికులకు తక్కువ ధరకు నాణ్యమైన ఆహారం అందించడమే అన్నా క్యాంటీన్ ప్రధాన లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. క్యాంటీన్ పరిధిలో వంటశాల, భోజన హాల్, తాగునీటి సౌకర్యం, పారిశుధ్య వసతులు వంటి అన్ని మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

ప్రారంభం అనంతరం రోజూ పెద్ద సంఖ్యలో ప్రజలకు సేవలందించేలా చర్యలు తీసుకుంటున్నామని అధికారులు చెప్పారు. అన్నా క్యాంటీన్ ప్రారంభంతో నరసన్నపేట పట్టణంలోని పేద వర్గాలకు, కూలీలు, రోగుల సహాయకులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని స్థానికులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.



# 29 నుంచి ఉప లోకాయుక్త 'క్యాంప్ సిట్టింగ్'

శ్రీకాకుళం, జనవరి 10 (వార్త): ఉత్తరాంధ్ర జిల్లాల ప్రజలకు లోకాయుక్త సేవలను మరింత చేరువ చేసేందుకు రాష్ట్ర ఉప లోకాయుక్త పి.రజని ఈనెల 29, 30 తేదీల్లో విశాఖపట్నంలో 'క్యాంప్ సిట్టింగ్' నిర్వహించనున్నారు. మహారాణిపేటలోని జిల్లా పరిషత్ కార్యాలయం వేదికగా రెండు రోజుల పాటు ఈ విచారణ కొనసాగనుంది. ప్రభుత్వ యంత్రాంగంలో పారదర్శకతను పెంచడం, క్షేత్రస్థాయిలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను నేరుగా తెలుసుకోవడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురం మన్యం, విశాఖపట్నం, అనకాపల్లి జిల్లాల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని లోకాయుక్త రిజిస్ట్రార్ ఒక ప్రకటనలో సూచించారు. ఈ సిట్టింగ్‌లో భాగంగా లోకాయుక్తలో ఇప్పటికే పెండింగ్‌లో ఉన్న ఫిర్యాదులపై విచారణ జరపడంతో పాటు, ప్రజల నుంచి కొత్త అర్జీలను కూడా స్వీకరిస్తారు. ప్రభుత్వ అధికారులు, ఉద్యోగుల అవినీతి, విధి నిర్వహణలో నిర్లక్ష్యం, అధికార దుర్వినియోగం, పరిపాలనాపరమైన లోపాలపై బాధితులు నేరుగా ఫిర్యాదు చేయవచ్చు. ఫిర్యాదుల త్వరితగతిన పరిష్కారమే ధ్యేయంగా నిర్వహిస్తున్న ఈ సేవలను ఆయా జిల్లాల ప్రజలు వినియోగించుకోవాలని రిజిస్ట్రార్ కోరారు.

## జగన్నాథ సాగరం కబ్జా..
# క్షమించరాని నేరం



* ఈ ప్రాంతంలో కబ్జాదారులు వేసిన ప్లాట్లు కొనుగోలు చేయొద్దు * మేం అధికారంలోకి వస్తే కబ్జాలు పూర్తిగా తొలగిస్తాం * మాజీ మంత్రి సీదిరి అప్పలరాజు * వైసీపీ నేతలతో కలిసి పెద్ద చెరువు ఆక్రమణల పరిశీలన

పలాస, జనవరి 10 (వార్త): పలాస పట్టణంలోని జగన్నాథ సాగరం (పెద్ద చెరువు)లో ఇటీవల జరుగుతున్న అక్రమ కబ్జాలపై మాజీ మంత్రి, వైసీపీ స్టేట్ డాక్టర్స్ సెల్ అధ్యక్షుడు డా.సీదిరి అప్పలరాజు శనివారం పార్టీ నాయకులతో కలిసి పరిశీలించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ పలాస నియోజకవర్గ పరిధిలో గత 18 నెలల కాలంలో వరుసగా భూ ఆక్రమణలు జరుగుతున్నాయన్నారు. పలాస జగన్నాథ సాగరం పలాస పట్టణ ప్రజలకు తాగునీటి అవసరాలకు, పరిసర ప్రాంత రైతులకు సాగునీటి అవసరాలకు అత్యంత కీలకమైనదన్నారు. ఇలాంటి ముఖ్యమైన చెరువులో పెంటమట్టి వేసి కప్పివేయడం క్షమించరాని నేరమని, ఇది ప్రజల భవిష్యత్తుతో చెలగాటం ఆడటమేనన్నారు. అధికారులు ఎటువంటి ఒత్తిళ్లకు లోనుకాకుండా,



ముందుగా మార్కింగ్ చేసిన ప్రాంతాల నుండి అక్రమ కబ్జాలను తక్షణమే తొలగించి చెరువును కాపాడాలని డిమాండ్ చేశారు. ఈ ప్రాంతంలో ప్లాట్లు కొనుగోలు చేసే వారు భూముల చట్టబద్ధతను పూర్తిగా పరిశీలించి కొనుగోలు చేయాలన్నారు. మేము అధికారంలోకి వచ్చిన తరువాత అక్రమ కబ్జాలను పూర్తిగా తొలగించి, ఆ భూభాగాన్ని చెరువులో కలిపేస్తామన్నారు. ఆయన వెంట వైసీపీ నేతలు సుజాత పండా, మడియ రామకృష్ణ, దువ్వాడ మధుకేశ్వరరావు, ఉప్పరపల్లి నీలవేణి ఉదయ్ కుమార్, శిష్టు గోపి, కౌన్సిలర్లు పప్పల ప్రసాద్ రెడ్డి, దున్న నిర్మల సత్యం, గుజ్జు జోగారావు, మున్సిపల్ కో ఆప్షన్ సభ్యులు బమ్మిడి సంతోష్, నేతలు బత్తిన లక్ష్మణ్, తలగాన శ్రీరాములు, కంచ రాన భాస్కర్‌రావు, పితాతోలి మాజీ సర్పంచ్ బాడ జగన్నాయకులు, నాగేశ్వర్ బృందావన్, మల్ల సురేష్ ఉన్నారు.

## అమృత్ భారత్‌కు..
# సిక్కోల్‌లో ఐదు హాల్టులు



* శ్రీకాకుళం, పలాస, సోంపేట, ఇచ్ఛాపురం స్టేషన్లలో స్టాపేజీలు * రైల్వే మంత్రితో కేంద్ర మంత్రి రామ్మోహన్ పలుమార్లు భేటీ



శ్రీకాకుళం, జనవరి 10(వార్త): శ్రీకాకుళం జిల్లా రైలు ప్రయాణీకులకు కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు శుభవార్త తీసుకువచ్చారు. ఈస్ట్ కోస్ట్ ప్రాంత రైలు కనెక్టివిటీకి తాజా కేటాయింపులు, హాల్టులు భారీ ఊరటను కలిగించనున్నాయి. కొత్తగా 5 అమృత్ భారత్ రైళ్లకు పలు ప్రాంతాలలో హాల్ట్‌లను కల్పిస్తూ తాజాగా ఉత్తర్వులు వెలువడ్డాయి. ఇందులో కీలక రైలు మార్గమైన న్యూ జల్పైగురి – హౌరా – బెంగళూరు కారిడార్‌ను మరింత బలోపేతం చేస్తూ, ప్రయాణికులకు సరసమైన ధరల్లో ఆధునిక సౌకర్యాలతో కూడిన ప్రయాణాన్ని అందించే లక్ష్యంతో వారానికి ఐదు అమృత్ భారత్ రైళ్లను ప్రవేశపెట్టారు. ఈ రైళ్ల ద్వారా సామాన్య ప్రజలు, ఉద్యోగార్థులు, విద్యార్థులు, వ్యాపార ప్రయాణికులకు గణనీయమైన లాభం చేకూరనుంది. శ్రీకాకుళం, పలాస, సోంపేట, ఇచ్ఛాపురం స్టేషన్లకు స్టాపేజీలతో ఈ కొత్త రైళ్లు రానుండటంతో, విద్య, ఉపాధి, వ్యాపార అవసరాలకు బెంగళూరు, కోల్‌కతా వెళ్లే జిల్లా ప్రజలకు లబ్ధి చేకూరనుంది. ఈ రైళ్ల కేటాయింపు, హాల్టుల విస్తరణకు కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ విశేష ప్రయత్నం చేశారు. నిత్యం రైల్వే మంత్రిత్వ శాఖతో, వివిధ స్థాయిల అధికారులతో సంప్రదింపులు జరపడంతో పాటు, రైల్వే డివిజనల్ స్థాయి సమీక్షల్లో సైతం ప్రత్యేకంగా ప్రస్తావించేవారు. భారతీయ రైల్వేను ఆధునికత వైపు మలిచే ఈ సర్వీసులను శ్రీకా కుళం జిల్లా ప్రజలకు చేరువ చేస్తూ.. మరింత సౌకర్యం కల్పించిన ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి రామ్మోహన్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కేటాయింపులో పూర్తి తోడ్పాటు అందించిన రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్‌కు ధన్యవాదాలు తెలిపారు. 16597/98 ఎస్ఎంవిబి బెంగళూరు-అలీపుర్‌ద్వార్ రైలు శ్రీకాకుళం రోడ్డు, పలాసలో ఆగుతుంది. 16107/08 తాంబరం-సంత్రగాచి శ్రీకాకుళం రోడ్డు, పలాసలో, 20603/04 నాగర్‌కోయిల్-న్యూ జల్పైగురి రైలు, 20609/10 ట్రిచీ-న్యూ జల్పైగురి, 16223/24 ఎస్ఎంవిబి బెంగళూరు-రాధికాపూర్ రైలు శ్రీకాకుళం రోడ్డు, పలాస, సోంపేట, ఇచ్ఛాపురం స్టేషన్లలో ఆగనుంది.

## అంగన్‌వాడీలో.. వినూత్నంగా..
# సంక్రాంతి సంబరాలు



ఇచ్ఛాపురం, జనవరి 10(వార్త): బెల్లుపడ కాలనీలోని 23వ వార్డు బృందావన్ హడ్కో కాలనీలో గల అంగన్‌వాడీ కేంద్రంలో శనివారం సంక్రాంతి సంబరాలు వినూత్నంగా నిర్వహించారు. అంగన్‌వాడీ కార్యకర్త ఆధ్వర్యంలో చిన్నారులతో సంక్రాంతి సందర్భంగా పలు రకాల వంటకాలు తయారు చేసి సహపంక్తి భోజనాలు నిర్వహించారు. ఈ కార్యక్రమం నిర్వహించిన అంగన్వాడీ కార్యకర్తకు కౌన్సిలర్ గువ్వడ ప్రదీప్ కుమార్ అభినందించారు.

## ఆర్మీ 'హవల్దార్ దేవదాసు'
# న్యూఢిల్లీలో ఆకస్మిక మృతి

* కన్నీరుమున్నీరవుతున్న తల్లిదండ్రులు * మధ్య గ్రామంలో అలముకున్న విషాదఛాయలు



మందస, జనవరి 10(వార్త): కొడుకు ఆ కుటుంబాన్ని ఉద్ధరిస్తాడని ఆ పేద తల్లిదండ్రులు ఆశించారు.. కానీ విధి బలీయమైనది.. ఎక్కడ, ఎప్పుడు, ఎవరిని.. అందని లోకాలకు తీసుకెళుతుందో చెప్పలేం.. వారి ఆశలను అడియాశలు చేసింది. ఆర్మీలో హవల్దార్ గా పని చేస్తున్న ఆ జవాన్ తల్లిదండ్రులు, భార్య, పిల్లలకు విడిచి.. అనంతలోకాలకు వెళ్లిపోయారు. వివరాలిలా ఉన్నాయి. మందస మండలంలోని పిడిమందస పంచాయతీలో గల మధ్య అనే గ్రామానికి చెందిన గై దేవదాసు(36) ఆర్మీలో హవల్దార్ గా పని చేస్తున్నారు. ప్రస్తుతం ఆయన న్యూఢిల్లీలో విధులు నిర్వహిస్తున్నారు. ఏమైందో.. ఏమో కానీ.. దేవదాసు హటాత్తుగా మరణించారని కుటుంబానికి సమాచారం అందింది. దీంతో దేవదాసు తల్లిదండ్రులు సోమనాథం, మోహిని, భార్య రేష్మ కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. చిన్న పిల్లలైనా దేవదాసు, రేష్మ దంపతులు పిల్లలు జితిన్, ఇశ్వినిక నాన్న ఏమయ్యారని అడుగుతుంటే ప్రతీ ఒక్కరికీ కన్నీళ్లు ఆగలేదు. పేద కుటుంబంలో జన్మించిన దేవదాసు ఎంతో కష్టపడి.. ఆర్మీలో ఉద్యోగం సాధించారు. అంచెలంచెలుగా హవల్దార్ ర్యాంకు సాధించారు. ఈ తరుణంలో ఆయన హటాన్మరణం అందర్నీ కలచివేస్తోంది. దేవదాసు మరణంతో మధ్య గ్రామంలో విషాదఛాయలు అలముకున్నాయి. దేవదాసు భౌతిక దేహం న్యూఢిల్లీ నుంచి భువనేశ్వర్ కు విమానంలో తీసుకువచ్చి.. అక్కడ నుంచి ఆదివారానికి అంబులెన్స్ మధ్య గ్రామానికి రానున్నట్టు దేవదాసు కుటుంబీకులు చెప్పారు. ఆర్మీ లాంఛనాలతో అంత్యక్రియలు జరుగుతాయని వారు చెప్పారు.

## క్రైం వార్తలు

### తాళం వేసి ఉన్న ఇంట్లో చోరీ



ఇచ్ఛాపురం, జనవరి 10(వార్త): అప్పన్నపేటలో నివాసం ఉంటున్న గేదెల రామారావు భార్యతో కలిసి ఈ నెల 3న వైజాగ్‌లో ఉంటున్న కుమార్తె ఇంటికి వెళ్లారు. శుక్రవారం అర్ధరాత్రి సమయంలో గుర్తు తెలియని వ్యక్తులు రామారావు ఇంటి తాళాలు విరగ్గొట్టారు. డ్రస్సింగ్ టేబుల్‌లో వున్న సుమారు ఒక తులం పావు బంగారు వస్తువులు దొంగిలించుకుపోయారు. అదే ఇంట్లో అద్దెకు ఉంటున్న ధనపాన కృష్ణారెడి.. రామారావుకు ఫోన్ చేసి మీ ఇంట్లో దొంగతనం జరిగినట్టు సమాచారం అందజేశారు. రామారావు ఇచ్ఛాపురం వచ్చి ఇచ్ఛాపురం పోలీసులకు ఫిర్యాదు చేవారు. టౌన్ ఎస్ఐ ఎం.ముకుందరావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.


### గంజాయితో ముగ్గురు అరెస్ట్

ఇచ్ఛాపురం మండలం ఎం.తోటూరు జంక్షన్, రైల్వే క్రాసింగ్ గేటు దగ్గరలో గంజాయితో పట్టుబడిన ముగ్గురిని అరెస్టు చేసినట్టు సీఐ ఎం.చిన్నంనాయుడు, ఇచ్ఛాపురం రూరల్ ఎస్ఐ ఆర్.జనార్ధనరావు తెలిపారు. వారి నుంచి 11.370 కేజీల గంజాయిని, మూడు మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నామన్నారు.

# వెయ్యి కట్టు.. స్థలం పట్టు..!

*స్కంద టౌన్‌షిప్‌లో లక్కీడ్రా ద్వారా స్థలం పొందే అవకాశం * స్థలం విలువ రూ.14,50,000లు -చల్లపేట మెయిన్ రోడ్ సమీపంలో టౌన్‌షిప్ * సకల సదుపాయాలతో రూపుదిద్దుకున్న ప్లాట్లు

జలుమూరు, జనవరి 10(వార్త): చల్లపేట మెయిన్ రోడ్ లోని బుడితి జంక్షన్‌కు సమీపంలో ప్రధాన రహదారికి ఆను కొని నూతన టౌన్‌షిప్‌ను అభివృద్ధి చేసినట్లు థరా సింహాచలం తెలిపారు. ఈ టౌన్‌షిప్ అన్ని విధాల సదుపాయాలతో సిద్ధంగా ఉందని, మెయిన్ రోడ్ నుంచి సైట్ వరకు 20 అడుగుల రహ దారిని కూడా కల్పించనున్నట్లు వివరించారు. ఈ టౌన్‌షిప్‌లో అవసరమైన మౌలిక వసతులు, సులభమైన రాకపోకల సదుపాయం ఉండడంతో పాటు, కొనుగోలుదారుల అవసరాలకు అనుగుణంగా అనేక రకాల సైట్లు అందుబాటులో ఉన్నాయని చెప్పారు. టౌన్‌షిప్‌లోని ఒక సైట్ విలువ రూ.14,50,000గా నిర్ణయించగా, కేవలం రూ.1,000 చెల్లించి టోకెన్ తీసుకుంటే అదృష్ట డ్రా ద్వారా ఆ సైట్‌ను పొందే అవకాశాన్ని కల్పిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ విధానం ద్వారా సామాన్య ప్రజలకు కూడా మంచి ప్రాంతంలో సైట్ చేసుకునే అవకాశం లభి స్తుందని, ఆసక్తి గల వారు ఈ అవకాశాన్ని వినియోగించుకోవా లని ఆయన కోరారు.







Printed and published and Owner by Chowdari Pramod Kumar , printed at Chowdari Printers, Near RTC complex, Arts colleage wall beside, Hodco colony,srikakulam-532001, AP.
Published at Near RTC complex, Arts colleage wall beside, Hodco colony, Srikakulam-532001. Editor: Chowdari Pramod Kumar, E-mail:jatheeyavaartha@gmail.com.cell. 9963063761, 9160000247, RNI/APTEL:2023/87546